విద్యార్థుల హాల్‌టికెట్లు ఆపొద్దు: పీడీఎస్‌యూ

ఆర్మూర్‌టౌన్, మార్చి16: ఫీజు కట్టలేదని పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయొద్దని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ విద్యాసంస్థలను కోరారు. శనివారం పట్టణంలోని కుమారనారాయణ భవనంలో ఆయన మాట్లాడారు. సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగించొద్దని కోరారు. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు ఏరియా ప్రధానకార్యదర్శి డి.నిఖిల్, మహేష్, రవి పాల్గొన్నారు.



సార్వత్రిక ఎన్నికలకు
మోగిన నగారా

- » ఎన్నికల షెడ్యూల్ విడుదల » నిజామాబాద్ పార్లమెంట్‌కు నాల్గో విడతలో ఎన్నికలు
- » ఏప్రిల్19 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ » 26న నామినేషన్ల పరిశీలన.. విత్‌డ్రాకు 29 వరకు అవకాశం
- » మే 13న జరగనున్న పోలింగ్ » ఎన్నికల కోసం ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

నిజామాబాద్,మార్చి16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సార్వత్రిక ఎన్నికలకు నగారామోగింది. కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను ప్రకటించింది. మోడల్‌కోడ్ అమల్లోకి వస్తుందని ప్రకటించింది. ఎన్నికల షెడ్యూల్‌లో భాగంగా నాల్గో విడత రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో అధికారులు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కూడా అన్నిఏర్పాట్లను చేస్తున్నారు. కోడ్ అమల్లోకి రావడంతో ప్రత్యేక అధికారులను నియమించడంతోపాటు అమలుకు చర్యలు చేపట్టనున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడంతోపాటు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

మే13న పోలింగ్

మొత్తం ఏడు విడతల్లో ఈ ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. తెలంగాణతోపాటు ఆంధ్రాలో మే 13న నాల్గో విడత పోలింగ్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఈ షెడ్యూల్‌కు అనుగుణంగానే పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల కోసం షెడ్యూల్‌కు అనుగుణంగా ఏప్రిల్ 18న నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. ఈ నోటిఫికేషన్‌కు అనుగుణంగా ఏప్రిల్ 25 వరకు పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. ఏప్రిల్ 26న నామినేషన్లను పరిశీలించి అర్హత ఉన్న వారిని ప్రకటిస్తారు. ఏప్రిల్ 29 వరకు నామినేషన్ విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం కల్పించారు. పోటీ చేసిన వారికి ప్రచారాన్ని నిర్వహించుకునేందుకు నామినేషన్ తర్వాత 12 రోజులు సమయాన్ని ఇచ్చారు. మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాలను ప్రకటించనున్నారు.

నిజామాబాద్ పరిధిలో ఏడు నియోజకవర్గాలు

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఐదు నియోజకవర్గాలు నిజామాబాద్ జిల్లాలో ఉండగా, రెండు నియోజకవర్గాలు జగిత్యాల జిల్లాలో ఉన్నాయి. ఈ పార్లమెంట్ పరిధిలో బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల పరిధిలో కొరుట్ల, జగిత్యాల నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే ఈ ఎన్నికల కోసం పలు దఫాలు సమీక్షించిన కలెక్టర్, ఎన్నికల అధికారి పూర్తిస్థాయిలో ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఏడు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఓటర్లు, పోలింగ్ కేంద్రాల ఆధారంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా కలెక్టర్ వ్యవహరించనున్నారు. రెవెన్యూడివిజన్ పరిధిలో ఆర్డీవోలు సహాయ రిటర్నింగ్ అధికారులుగా ఉండ నున్నారు.

18 లక్షల 85వేల 651 మంది ఓటర్లు

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 18లక్షల 85వేల 651 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 8 లక్షల 99 వేల 634 మంది ఉండగా, మహిళలు 9 లక్షల 92వేల 826 మంది ఉన్నారు. వీరితోపాటు ఈ పార్లమెంట్ పరిధిలో 211మంది థర్డ్‌జెండర్‌లు ఉన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను చేస్తున్నారు. పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించడంతోపాటు వయోవృద్ధులకు ఓటు ఇంటి దగ్గరనే వినియోగించుకునే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు.

అమల్లోకి మోడల్ కోడ్

కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించడంతో మోడల్ కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ కోడ్‌కు అనుగుణంగానే సభలు, సమావేశాలతోపాటు ఇతర కార్యక్రమాలకు తప్పనిసరిగా అనుమతులను తీసుకోవాలి. ప్రచారాలు చేసుకునేందుకు పార్లమెంట్ పరిధిలో ముందస్తుగా అనుమతులు తీసుకున్న వారికే సభలు నిర్వహించుకునేందుకు అవకాశం ఇస్తారు. మోడల్ కోడ్ ఉల్లంఘన జరుగకుండా ప్రత్యేక అధికారులను కూడా పార్లమెంట్ పరిధిలో నియమించనున్నారు. వీరి ఆధ్వర్యంలోనే ఎన్నికల ప్రచార సరళిని చూడటంతోపాటు కోడ్ ఉల్లంఘిస్తే చర్యలను చేపట్టనున్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత జరిగే సభలు, సమావేశాల ఖర్చు అభ్యర్థుల ఖాతాలో జమ చేయనున్నారు.

పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా సిబ్బంది


పార్లమెంట్ పరిధిలో జరిగే ఎన్నికల కోసం పెద్దఎత్తున సిబ్బందిని నియమించనున్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి ముగ్గురు ఉద్యోగులను నియమించడంతో పాటు బందోబస్తు కోసం పోలీసులను వినియోగించనున్నారు. వీరందరికి ముందే శిక్షణ ఇవ్వడంతోపాటు ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూడనున్నారు. పార్లమెంట్ పరిధిలో పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా సిబ్బందిని నియమించడంతోపాటు అదనంగా 30శాతం మందిని నియమిస్తారు. అవసరాల మేరకు వీరి సేవలను వినియోగించనున్నారు. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల పరిధిలోని ఉద్యోగులను ఈ పోలింగ్‌కు వినియోగించనున్నారు.

ఈవీఎంలను సిద్ధం చేసిన అధికారులు

ఎన్నికల కోసం ముందస్తుగానే ఈవీఎంలను సిద్ధం చేశారు. రాజకీయ పార్టీల సమక్షంలో వీటిని తనిఖీచేసి గోడౌన్‌లో సిద్ధంగా ఉంచారు. ఎన్నికల సమయంలో వీటిని పోలింగ్‌కేంద్రాలకు తరలించనున్నారు. అదనంగా అవసరం మేరకు ఈవీఎంలను అందుబాటులో ఉంచారు. పోలింగ్‌కేంద్రాల్లో ఎక్కడైనా ఈవీఎంలు మొరాయిస్తే ఈ అదనంగా ఉన్న ఈవీఎంలను వినియోగించనున్నారు. వీటితోపాటు పార్లమెంట్ పరిధిలో సమస్యాత్మక, అతిసమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను గుర్తించివాటిలో ప్రత్యేకఏర్పాట్లను చేస్తున్నారు. పోలింగ్‌రోజు ఈ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేయడంతోపాటు ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఈ ఏర్పాట్లను చేస్తున్నారు.

కలెక్టరేట్‌లో నామినేషన్ల స్వీకరణ

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నిజామాబాద్ కలెక్టరేట్‌లో నామినేషన్లను స్వీకరించనున్నారు. నిజామాబాద్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు. ఆయన ఆధ్వర్యంలోనే నామినేషన్లను స్వీకరిస్తారు. జగిత్యాల కలెక్టర్ అదనపు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఉండనున్నారు.





ఎన్నికల
ప్రచారానికి ఏర్పాట్లు!

- షెడ్యూల్ విడుదలతో ప్రచారానికి ఏర్పాట్లు చేసుకుంటున్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్
- ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ, బీఆర్ఎస్ • ఒకటి రెండు రోజుల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించే అవకాశం
- సిట్టింగ్ ఎంపీని ముందే ప్రకటించడంతో ప్రచారం పెంచిన అరవింద్ • ప్రచారం చేపట్టేందుకు సిద్ధమవుతున్న బాజిరెడ్డి

నిజామాబాద్, మార్చి16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారానికి సిద్ధమవుతున్నారు. బీజేపీ అభ్యర్థిని ముందే ప్రకటించడంతో ప్రచారాన్ని కొనసాగిస్తుండగా బీఆర్ఎస్ అభ్యర్థి ఒకటిరెండు రోజుల్లో ప్రచారం కోసం సన్నద్ధమవుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఇంకా ప్రకటించకపోవడంతో శ్రేణులు ఏర్పాట్లలో నిమగ్నమవుతున్నారు. షెడ్యూల్ రావడంతో జోరుగా ప్రచారాలు నిర్వహించేందుకు మూడుపార్టీల నేతలు భారీ ఏర్పాట్లను చేసుకుంటున్నారు.

• ముందే అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ, బీఆర్ఎస్

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌కు ముందే బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల ప్రచారాల్లో సిద్ధం కావాలని ఆదేశాలిచ్చాయి. వారి ఆదేశాలకు అనుగుణంగా ఆ ఇద్దరు అభ్యర్థులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఒకటి రెండు రోజుల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉండటంతో ముందస్తుగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

• ప్రచారంలో బీజేపీ..

బీజేపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ అరవింద్‌ను 20రోజుల క్రితమే ప్రకటించడంతో ఆయన ప్రచారంలో ముందున్నారు. ఇప్పటికే రెండుదఫాలు నియోజకవర్గంలో ప్రచారాలు నిర్వహించిన ఆయన జగిత్యాలలో ఈనెల 18న జరిగే మోదీ సభ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. రెండో దఫా ఆయనకే అవకాశం ఉండటంతో భారీ అంచనాలతో ఈ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ సమన్వయ సమావేశాలను నిర్వహించిన ఆయన మండల స్థాయిలో సమావేశాలను నిర్వహిస్తున్నారు. పార్టీ నేతలతో కలిసి హాజరుకావడంతో పాటు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఎజెండాగా చేసుకొని ముందుకు వెళ్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటుపై పూర్తిస్థాయిలో ప్రకటనలు చేయడంతో పాటు పసుపునకు వచ్చిన ధరను ప్రచారం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్లనే ఈ యేడాది పసుపు ధరలు భారీగా పెరిగాయని ఆయన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లాలోనే పసుపు బోర్డు ఏర్పాటు



అవుతుందని ప్రకటించడంతోపాటు నిజాంచక్కెర ఫ్యాక్టరీలను కేంద్ర ప్రభుత్వం తెరిపించే విధంగా చూస్తామని హామీలను ఇస్తున్నారు. షెడ్యూల్ రావడంతో మరింత జోష్‌గా ప్రచారానికి ఏర్పాట్లను చేసుకుంటున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

• ప్రచారానికి సిద్ధమవుతున్న బీఆర్ఎస్

నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను ప్రకటించడంతో ఆయన ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. జిల్లాలో సీనియర్ నేత కావడం రెండు జిల్లాల పరిధిలో పరిచయాలు ఉండటంతో ఏడు నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బాల్కొండ, కొరుట్ల, జగిత్యాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండటంతో తనకు కలిసివస్తుందని భావిస్తున్నారు. మిగతా నాలుగు నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేల సహకారంతో ప్రచారం నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. మొదటిసారిగా బీఆర్ఎస్ బీసీ అభ్యర్థిని బరిలోకి దించడంతో తనకు కలిసి వస్తుందని ఆయన భావిస్తున్నారు. కిందిస్థాయి క్యాడర్‌తో కలిసి ప్రచారానికి ఏర్పాట్లను చేస్తున్నారు.

• ఇంకా ఖరారు కాని కాంగ్రెస్ అభ్యర్థి


రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటి వరకు ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. ఒకటిరెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండటంతో మిగతా నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిలు ఉండటంతో వారి ఆధ్వర్యంలోనే ప్రచారం చేపట్టేందుకు పార్టీ నేతలు సన్నద్ధమవుతున్నారు. అభ్యర్థిని ప్రకటించగానే పూర్తిస్థాయిలో ఈ ప్రచారాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ప్రధానంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఈరవత్రి అనిల్ మధ్యే చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. రెండు పార్టీలు బీసీ అభ్యర్థికి టిక్కెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ కూడా బీసీకే టికెట్ ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రస్థాయిలో సమీకరణాలకు అనుగుణంగా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నేతలు తెలిపారు.

• బహిరంగ సభలకు ఏర్పాట్లు

పార్లమెంట్‌కు ఎన్నికలషెడ్యూల్ రావడం వల్ల ప్రచారం కూడా ఇక జోరుగా మొదలు కానుంది. నోటిఫికేషన్‌కు ఇంకా నెల రోజుల సమయం ఉండటంతో ఈలోపే భారీ బహిరంగ సభలను నిర్వహించడంతోపాటు ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు మూడు పార్టీల నేతలు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రధాని మోదీ పర్యటన కోసం బీజేపీనేతలు ఏర్పాట్లు చేశారు. ఈనెల 18న పార్లమెంట్ పరిధిలోని జగిత్యాలలో ఈ సభను నిర్వహిస్తున్నారు. ఈ పార్టీతోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి సీనియర్ నేతలు కూడా ప్రచారానికి పార్లమెంట్ పరిధిలో వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించగానే ఈ ప్రచారం మరింత జోరందుకునే అవకాశం ఉంది.

రంజాన్ వేళలు

ఆదివారం	సోమవారం
ఇఫ్తార్	సహర్
సా.6.32	ఉ.5.00



నిందించే, హేళనచేసే, చాడీలు చెప్పే ప్రతీవాడికి వినాశం తప్పదు

పది పరీక్షలు
కట్టుదిట్టంగా..

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- » పరీక్షల కోసం జిల్లాలో 143 పరీక్షా కేంద్రాలు
- » పరీక్షలు రాయనున్న 21,893 మంది విద్యార్థులు
- » 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో డీఈవో దుర్గాప్రసాద్



పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందు కు అన్ని ఏర్పాట్లు పూర్తియ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈనెల 18వ తేదీ సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేకంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్‌తో పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లపై ఇంటర్వ్యూ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను వివరించారు.

• నిజామాబాద్ అర్బన్

ఆంధ్రజ్యోతి:- పదవ తరగతి పరీక్షలు ఎప్పటి నుంచి ప్రారంభం కానున్నాయి?

డీఈవో:- పదవ తరగతి పరీక్షలు ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 30వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష మాత్రం 12.50 వరకు జరుగుతాయి. సైన్స్ పార్ట్-1, పార్ట్-2 పరీక్షలు మాత్రం 9.30 నుంచి 11.30 వరకు జరుగుతాయి.

ఆంధ్రజ్యోతి:- జిల్లావ్యాప్తంగా ఎన్ని పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు, వీటిలో ఎంతమంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు?

డీఈవో:- పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లావ్యాప్తంగా 143 పరీక్షా కేంద్రాలను ఏర్పా టు చేశాం. రెగ్యూలర్ విద్యార్థులకు 140, ప్రైవేటు, ఒక్కసారి ఫెయిల్ అయిన వారి కోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాం. 21,895 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో బాలురు 11,107 మంది కాగా, బాలికలు 10,778 మంది ఉన్నారు.

ఆంధ్రజ్యోతి:- మాస్‌కాపీయింగ్ నిరోదానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఈవో:- పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. మాస్‌కాపీయింగ్ నిరోదానికి ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటుచేశాం. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు కూడా సెల్‌ఫోన్‌లు తీసుకువెళ్లకుండా ఆదేశాలు ఉన్నాయి. అందుకు అనుగుణంగా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అనుమతించం.

ఆంధ్రజ్యోతి:- పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

డీఈవో:- వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. మంచినీరు, ఫ్యాన్‌లు, పరీక్ష సమయాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచి ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా ప్రతీ పరీక్షాకేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి:- నిమిషం నిబంధన ఉందా?

డీఈవో:- పదవ తరగతి పరీక్షలకు నిమిషం నిబంధన ఏమీలేదు. ఉదయం 9.30లకు పరీక్ష ప్రారంభం అవుతుంది. విద్యార్థులు తప్పనిసరిగా గంట ముందుగానే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలి. సమయపాలన పాటించడంవల్ల విద్యార్థులు ఇబ్బందులకు లోను కాకుండా ఉంటారు.

ఆంధ్రజ్యోతి:- హాల్ టికెట్లలో తప్పులు ఉంటే పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారా?


డీఈవో:- పదవ తరగతి పరీక్షల హాల్‌టికెట్లలో చిన్నచిన్న తప్పులుంటే విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దు. ప్రస్తుతం హాల్‌టికెట్లు ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. ఏమైనా తప్పులుంటే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక ఎంఈవోలు సరిచేస్తారు.

ఆంధ్రజ్యోతి:- విద్యార్థులకు మీరు ఇచ్చే సూచనలేంటి?

డీఈవో:- విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి. పరీక్షా కేంద్రాలను ఒకరోజు ముందుగానే వెళ్లి చూసుకోవాలి. పరీక్ష రోజు పరీక్షా కేంద్రాల విషయంలో అయోమయానికి గురయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి ముందురోజే వెళ్లి చూసుకుంటే బాగుంటుంది. ఈసారి పదవ తరగతి పరీక్షకు ఏడు పేపర్లతో నిర్వహిస్తున్నాం. సైన్స్ సబ్జెక్టుకు రెండు పేపర్లతో పరీక్ష నిర్వహిస్తున్నాం. ఈనెల 26న ఫిజికల్ సైన్స్, ఈనెల 28న బయోలాజికల్ సైన్స్ పరీక్షలు ఉంటాయి. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు రెండు పరీక్షలు నిర్వహిస్తాం. విద్యార్థులు పరీక్షలకు సిద్ధంగా ఉండాలి.

పలుచోట్ల వడగండ్ల వర్షం

- జిల్లాలోని పలు మండలాల్లో భారీ వర్షం • తడిసి ముద్దయిన వరి ధాన్యం




సిరికొండలో నేలవాలిన వరి

జిల్లాలోని సిరికొండ, ధర్పల్లి, డిచ్‌పల్లి, కోటగిరి, బోధన్, నవీపేట్ మండలాల్లో శనివారం సాయంత్రం వడగండ్ల వర్షం కురిసింది. ఈ వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం తడిసిపోయింది. నిజామాబాద్ నగరంలో కురి సిన భారీ వర్షానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

సిరికొండ, మార్చి16: సిరికొండ మండలంలో శనివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానకు వరిపంట దెబ్బతింది. మండలంలోని అన్ని గ్రామాల్లో రాళ్లతో కూడిన వర్షం కురవడం వల్ల కోతకు వచ్చిన పంట నేలపాలైందని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా పెద్దవాల్గోట్, కొండూర్, చిన్నవాల్గోట్, పందిమడుగు, తాటిపల్లి, సిరికొండ, నారాయణపల్లి, మైలారం, రావుట్ల, హుస్సేన్‌నగర్, రామడుగు తదితర గ్రామాల్లో బలమైన ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. ఈ వాన వల్ల కోతకు వచ్చిన వరిపంట దెబ్బతినడంతోపాటు వరినేలకొరిగింది. రైతులు ఆరేసిన వర్షంతో తడిసి ముద్దయింది. రైతులు పంట పొలాలను చూసి కన్నీరుపెట్టారు. వారం రోజుల్లో పంటలు కోసి అమ్ముకునే వారమని అకాలవర్షం పంటను దెబ్బతియడంతో ఆర్థికంగా నష్టపోయామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపోయిన వారిని తక్షణమే ఆదుకోవాలని రైతులను కోరుతున్నారు.



రాలిపోయిన ధాన్యం రాశులు



ధాన్యం కుప్పల్లో చేరిన నీరు

ఆర్‌వోబీ నిధుల మళ్లింపుపై ఆగ్రహం

మాక్లూర్, మార్చి 16: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో మంత్రిగా పని చేసిన వేముల ప్రశాంత్‌రెడ్డి రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిధులను మళ్లించారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని మామిడిపల్లిలో బీజేపీ నాయకులు రాస్తారోకో చేసి ప్రశాంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

ముప్కాల్, మార్చి 16: ఈనెల 18నుంచి 30వరకు జరిగే ఉమ్మడి బాల్కొండ మండలంలోని పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని, ఎనిమిది పరీక్ష కేంద్రాల ఏర్పాటు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని మండల విద్యాధికారి తెలిపారు. ఉమ్మడి బాల్కొండలోని 25పాఠశాలల నుంచి 1098మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు.

కమ్మర్‌పల్లి: ఈనెల 18న సోమవారం నుంచి ప్రారంభమవుతున్న పదవ తరగత పరీక్షల నిర్వహణ నిమిత్తం సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో ఎస్ ఆంద్రయ్య తెలిపారు. మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో విద్మార్థుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి

నందిపేట, మార్చి 16: మండలం ఐయిలాపూర్ గ్రామానికి చెందిన సుర కత్తుల హరీష్(22) జాలరి కోరుకుంట్ల చెరువులో చేపల వేటకు వెళ్లి వల చుట్టుకొని మృతి చెందినట్టు ఎస్సై జి.రాహుల్ తెలిపారు. ఈనెల 15న ఇంటి నుంచి వెళ్లిన హరీష్ కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు పలు ప్ర దేశాలలో వెతికారు. కోరుకుంట్ల చెరువు వద్ద టీషర్టు, చెప్పులు కనిపించడం తో శనివారం గజఈతగాళ్లతో వెతికించగా మృతదేహాన్ని గుర్తించారు. బాబా యి పోశెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

● చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి..

ఆర్మూర్ టౌన్: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి(65) శనివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్‌హెచ్‌వో రవికుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మోర్‌సూపర్ మార్కెట్ వద్ద రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్‌స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని, నిజామాబాద్ మార్చురిలో మృతదేహాన్ని భద్రపరిచినట్టు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం | శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ | శివశక్తి ఎ/సి - కాప్రా
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | జీఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | నెక్లెస్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినీటౌన్ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | స్కైమాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఎస్2 నోమ - మల్లాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | షా షహెన్‌షా - చింతల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారాకరామ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | BR హైటెక్ - మాదాపూర్
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
భుజంగ/రంగ 70 - జీడిమెట్ల | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్

వరంగల్: రాధిక ఎ/సి - వరంగల్; జెమిని కాంప్లెక్స్ - వరంగల్; ఎస్2 70 - వరంగల్; అమృత 70 - హన్మకొండ; శ్రీదేవి - హన్మకొండ; సూర్య - మహబూబాబాద్; దేవి ఎ/సి - జనగాం
శ్రీనివాస 70 - పెద్దపల్లి; శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్; SR శ్రీనివాస - మంథని; సాయికృష్ణ - మెట్‌పల్లి; లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
నిజామాబాద్: గీతా - నిజామాబాద్; వేణుమాల్ - నిజామాబాద్
శ్రీనివాస - కోదాడ; విష్ణురామ్ సినిమాస్ - కోదాడ; మనోజ్ 70 - దేవరకొండ; శ్రీనివాస 70 - చౌటుప్పల్
ఆదిలాబాద్: నటరాజ్ - ఆదిలాబాద్; జెమిని - మంచిర్యాల; నారాయణ 70 - నిర్మల్
ఖమ్మం | కరీంనగర్ | మెదక్ | మహబూబ్‌నగర్ | నల్గొండ | రంగారెడ్డి | రాయచూర్

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | INOX జీఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659 మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



కళారత్న మూవీస్ 7815971127 / 9848028739

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00AM
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 8.00am | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am
సుష్మ 70 - వనస్థలిపురం 8.00am | భుజంగ 70 - జీడిమెట్ల 8.00am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
జీఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
VAISHNAVI ARTS 8801447725

SUPER HIT నేడే చూడండి



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.30 | తాళ్కూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | ఆర్తి 70ఎంఎం - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR ఎస్2 నోమ - మల్లాపూర్ 4.50pm
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మిరజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 6.00,9.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,10.30
NAVODAYA PICTURES 9505093322, 9848028739

విజయయాత్ర

ఈ చిత్రానికి అఖండ ఘనవిజయం చేకూర్చిన అభిమాన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ చిత్ర నటీనటులు, సాంకేతిక నిపుణులు మరియు ముఖ్య అతిథి **బండి సంజయ్** గారు ఈ రోజు మధ్యాహ్నం 2.00 గంటల ఆటకు **మమత** - కరీంనగర్ మొదటి ఆటకు **అమృత** - హన్మకొండ, రెండవ ఆట 9.00 గంటలకు **జెమిని** - వరంగల్‌కు విచ్చేయుచున్నారు.



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00 | అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15 | అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30 | సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00 | సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00 | సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30 | శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30 | శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30 | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15 | శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45 | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30 | శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15 | SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15 | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15 | నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15 | వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15 | శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00 | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00 | శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
| వైజయంతి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00 | మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00 |

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35 | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30

BHUVANESHWARI PICTURES

విజయవంతమైన 2వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15


SVC ఈశ్వర్ - అత్తాపూర్ 2.00,9.00 | SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30
మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | సినీటౌన్ - మియాపూర్ 10.15,5.05 | జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | తాళ్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | సుష్మ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45 | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15 | భుజంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెడ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45 | BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00 | గణేష్ 70 - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 1.45,7.40 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00 | సూపర్ 70 - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,7.10 | | ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,2.45,8.10,10.50 | ఎం.పి మాల్ - కాచిగూడ 10.50,7.35,10.30 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.30,7.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.30,7.35,10.15 | జీఎస్ఎమ్ - మదీనగూడ 10.15,3.50,7.15,10.30 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,4.35,11.00 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,1.20,7.45,11.00 | సినిమాస్ - బాలానగర్ 11.50,7.20
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,2.15,4.55,7.45,11.00 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.05,1.15,6.45,10.40 | సినిమాస్ - చందానగర్ 11.00,7.20
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,7.20 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.50,2.05,7.55,11.00 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి

SUPER HIT నేడే చూడండి



మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాళ్కూరి - ఇసిఐఎల్ 11.00AM







వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా..

● పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన
● తీవ్రంగా కృషి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు



పరీక్షలకు సన్నద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థులు

ఇందల్వాయి, మార్చి 16 : ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించి తమ పాఠశాలలో శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులూ తీవ్రంగా కృషి చేస్తున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులను బోధిస్తూ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించేలా తర్ఫీదునిస్తున్నారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల ప్రకారం.. అక్టోబర్ నెల నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో గంట పాటు ప్రత్యేక తరగతులను నిర్వహించి పరీక్షలు వంద శాతం ఉత్తీర్ణత సాధించి స్పెషల్ క్లాసులను బోధిస్తున్నారు. పరీక్షల్లో పట్టు సాధించేందుకు విద్యార్థులకు ఉపాధ్యాయులు తోడ్పడుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందిస్తూ ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. గతసంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు రావడం గమన్నార్హం. రెండు రోజుల్లో పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండగా గత రెండు నెలల నుంచి విద్యార్థులను అన్ని విధాలుగా పరీక్షలో మంచి మార్కులు సాధించేందుకు సిద్ధం చేశామని ఉపాధ్యాయులు తెలిపారు. పరీక్షల్లో పట్టు సాధించేందుకు సబ్జెక్టుల వారీగా విద్యాబోధన అందించి ఏడు రోజుల పాటు ప్రిపరేటరీ పరీక్షలు మరో ఏడు రోజుల పాటు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించి ఒక్కో సబ్జెక్టుపై విద్యార్థికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ప్రీఫైనల్ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వారి సామర్థ్యాలను సమీక్షించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. చదువుల్లో ముందున్న విద్యార్థులకు 10 జీపీఏ సాధించే విధంగా ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన అం దించాలని వెనుకబడి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా వారిని తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రీఫైనల్, ప్రిపరేటరీ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థుల్లో పరీక్షలంటే భయం తొలగిపోయిందని దీంతో వార్షిక పరీక్షలకు బాగా సన్నద్ధమయ్యేలా ఈ తరగతులు తోడ్పడ్డాయని అన్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో ప్రభుత్వం విద్యార్థులకు అల్పాహారం అందించడం అభినందనీయమని తెలిపారు. దీని ద్వారా పాఠశాలల్లోని ఒక్కో విద్యార్థికి సుమారు 10 గంటల సమయం చదువుకు కేటాయించినట్లు తెలిపారు. డిసెంబర్‌కల్లా సిలబస్ పూర్తి చేసి అప్పటి నుంచే పరీక్షలు రాసేందుకు విద్యార్థులను తీర్చిదిద్దామని తెలిపారు.

● ఇందల్వాయి మండలంలోని పాఠశాలల వారీగా పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల వివరాలు

● జ్ఞానవాగ్దేవి విద్యాలయం, ఇందల్వాయి........	46 మంది
● కేజీబీవీ, ఇందల్వాయి.......	38 మంది
● టీడబ్ల్యుఆర్ఈఐఎస్, గర్ల్స్ ఇందల్వాయి........	94 మంది
● జడ్పీహెచ్ఎస్, అన్సాన్‌పల్లి........	15 మంది
● జడ్పీహెచ్ఎస్, గన్నారం........	80 మంది
● జడ్పీహెచ్ఎస్, నల్లవెల్లి........	69 మంది
● జడ్పీహెచ్ఎస్, సిర్నాపల్లి........	12 మంది
● జడ్పీహెచ్ఎస్, ఎల్లారెడ్డిపల్లి........	67 మంది
● జడ్పీహెచ్ఎస్, ఇందల్వాయి........	57 మంది
● జడ్పీహెచ్ఎస్, సిర్నాపల్లి ఉర్దూమీడియం........	7 మంది

● సెంటర్ల వారీగా విద్యార్థులు ఇలా..

● జడ్పీహెచ్ఎస్, గన్నారం........	220
● జడ్పీహెచ్ఎస్, సిర్నాపల్లి........	88
● జడ్పీహెచ్ఎస్, ఇందల్వాయి........	95
● జడ్పీహెచ్ఎస్, ఎల్లారెడ్డిపల్లి......	82

'పది' పరీక్షలకు పూర్తయిన ఏర్పాట్లు



ఈనెల 18వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు జరుగనుండగా.. అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఇందల్వాయి ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. అన్ని సెంటర్లలో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించామని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని సొం తంగా పరీక్షలు రాయాలని ఎలాంటి మాస్‌కాపీయింగ్‌కు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాపీయింగ్‌కు పాల్పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.

- శ్రీనివాస్‌రెడ్డి (ఎంఈవో, ఇందల్వాయి)

వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు



పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసేందుకు విద్యార్థులను అన్ని రకాలుగా సిద్ధం చేశామని గన్నారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కంఠం భార్గవ్ అన్నారు. ఈసారి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి.. ఎక్కువ మంది విద్యార్థులకు 10 జీపీఏ సాధించే విధంగా తీర్చిదిద్దామన్నారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు డిసెంబర్‌లోనే సిలబస్ పూర్తిచేసి ప్రత్యేక తరగతులను నిర్వహించి విద్యార్థులను బాగా చదివించామన్నారు. తప్పకుండా ఈసారి విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారన్నారు.

కే. భార్గవ్ (ఉపాధ్యాయుడు, గన్నారం)

తల్వేద బ్రిడ్జిపై బారికేడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ



తల్వేద బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

నవీపేట,మార్చి16: మండలంలోని నాళేశ్వర్, నందిపేట మండలం తల్వేద మధ్యనున్న వాగుపై ఉన్న బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేయిస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మండలంలోని నాళేశ్వర్‌లో జరిగిన ఓ వివాహవేడుకలో పాల్గొని నందిపేట మండలానికి వెళ్తూ మార్గమధ్యలో తల్వేద బ్రిడ్జిని పరిశీలించారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు తల్వేద బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డు దెబ్బతిన్నదని బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు నాళేశ్వర్ గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బ్రిడ్జికి మరమ్మతు పనులు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాళేశ్వర్ మాజీ సర్పంచ్ సరిన్, గంగాధర్, చిన్న భీంరెడ్డి, గణేష్, భూషణ్, తదితరులున్నారు.

● ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మాక్లూర్: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వం, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని మాక్లూర్ గ్రామంలో కల్యాణ లక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఎంపీపీ మాస్త ప్రభాకర్, ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావుతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఎడపల్లి,మార్చి 16:గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ విద్యావ్యవస్థ పటిష్టం చెందాలంటే ప్రతీ ఒక్కరు తన వంతు బాధ్యతగా కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత ప్రయోగశాలను ఆయన ప్రారంభించి ప్రయోగశాల వివరాలను ఉపాధ్యాయులకు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణిత ప్రయోగశాల ఏర్పాటుకు పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ఎన్నారై ఎడమకంటి కృష్ణారెడ్డి సహకారంతో గణితశాస్త్ర ప్రయోగశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. గ్రామస్థులు పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకోవడం అభినందనీయమని ఆయన కొనియాడారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, అదనపు గదుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేలా కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోలేదని, గ్రామాల్లోని ప్రజలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మౌలిక సదుపాయాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజితా యాదవ్, ఎన్నారై కృష్ణారెడ్డి తల్లిదండ్రులు తిరుపతమ్మ, వెంకట్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎంలు రమేష్, టీచర్లు, పార్టీ నాయకులు లింగం, బలరాం, ఒడ్డెన్న, ఎల్లయ్య యాదవ్, బంజ కామప్ప, నవీన్, మహేష్ గౌడ్, అలేఖ్య, బొబ్బిలి శ్రీనివాస్, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలో మిట్టపల్లి విద్యార్థికి బంగారు పతకం

డిచ్‌పల్లి, మార్చి 16: రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో మిట్టపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అమూల్య బంగారం పతకం సాధించిందని ప్రధానోపాధ్యాయుడు సుశీల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమూల్యను ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అమూల్య పాల్గొని పోటీల్లో ప్రథమ స్థానం సాధించి బంగారం పతకం అందుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శోభన్ బాబు, వ్యాయమ ఉపాధ్యాయుడు గంగామోహన్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

మోర్తాడ్, మార్చి16: మండల కేంద్రంలోని ప్రజా భవన్‌లో శనివారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన అగ్రనాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దొన్కల్‌కు చెందిన మాజీసర్పంచ్, తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ ఆర్గనిక్ డైరెక్టర్, మోర్తాడ్ మాజీఎంపీపీ కల్లెడ చిన్నయ్య మాజీఎంపీపీ ఉపాధ్యక్షుడు సింగిరేడ్డి రాజేశ్వర్, సుంకెట్ మాజీసర్పంచ్ నర్సింహరెడ్డి, మోర్తాడ్‌కు చెందిన శివకుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా వేసి సునీల్‌కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణలో ప్రజాపాలన ప్రజల ఆమోదంతో సమర్థవంతంగా సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని, నియోజకవర్గంలో సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు పెరుగుతున్నాయని పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల సునీల్‌కుమార్, సుంకెట రవి, గిర్మాజీ గంగాధర్, గడ్డం అనిల్, మహిపాల్, పుప్పాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ రంగంలో ప్రతిభకు ప్రతిష్ఠాత్మక అవార్డు



ప్రతిష్ఠాత్మక ఎండీఆర్‌టీ అవార్డును అందుకుంటున్న దృశ్యం

బోధన్ రూరల్, మార్చి 16: ఇన్సూరెన్స్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబ రిచిన బోధన్ ఎల్ఐసీ గంగారెడ్డికి ప్రతిష్ఠాత్మక ఎం.డి.ఆర్.టి. అవార్డును అందజేశారు. శనివారం హైదరాబాద్‌లోని మారియట్ హోటల్‌లో ఎల్ఐసీ జోనల్ మేనేజర్‌లు, డివిజనల్ మేనేజర్లకు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులతో సత్కరించారు. ప్రజలు పాలసీలు కట్టి ఎల్ఐసీలు అందించే సౌకర్యాలను, భీమాలను సద్వినియోగం చేసుకోవాలని బోధన్ ఎల్ఐసీ గంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

● బోధన్ కోర్టులో 818 కేసులు పరిష్కారం



బోధన్ కోర్టులో లోక్ అదాలత్ దృశ్యం

బోధన్‌రూరల్, మార్చి 16:రాజీమార్గమే రాజ మార్గమని ఐదవ అదనపు జిల్లా న్యాయాధికారి ఎస్.రవికుమార్ అన్నారు. శనివారం బోధన్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. న్యాయస్థానంలో నాలుగు బెంచీలను ఏర్పాటు చేసి 818 కేసులను పరిష్కరించబడ్డాయని వివరించారు. ప్రజలు కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీ మార్గంతోనే కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి పూజిత, అదనపు శ్రేణి న్యాయాధికారి సాయి శివలతో న్యాయవాదులు డాక్టర్ మధుసింగ్, మారుతిరావు ఖన్నా, కళ్యాణిలతో న్యాయ సేవాసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

బోధన్ రూరల్, మార్చి 16 : బోధన్ మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామంలో వివాహిత వైష్ణవి (20) అనే మహిళా ఆత్మహత్య చేసుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ నాగ్‌నాథ్ తెలిపారు. అనారోగ్య కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

అకాల వర్షంతో రైతుకు అపార నష్టం

● జిల్లాలో ఈదురు గాలులు, పిడుగులతో కురిసిన వర్షం ● పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజామాబాద్ అర్బన్, మార్చి 16: నగరంలో భారీ వర్షం కురిసింది. శనివారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురు గాలులు, పిడుగులతో కురిసిన వర్షానికి నగరంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. వేసవి కాలం ప్రారంభం కావడంతో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నగర ప్రజలు శనివారం కురిసిన వర్షానికి కొంత ఉపశమనం పొందారు. పూర్తిస్థాయిలో వర్షం కురవకపోవడంతో ఉక్కపోతకు గురయ్యారు. నగరంలోని ప్రధాన రోడ్లన్నీ వర్షం నీటితో నిండిపోయాయి. కొంత మంది వర్షంలో తడుస్తూ ఉపశమనం పొందారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షానికి తీవ్ర పంటనష్టం జరిగింది. ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ, మోస్రా, తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షంతో చేతికొచ్చిన పంట నేలరాలింది. వరి పొట్టకు వస్తున్న ప్రస్తుత తరుణంలో వడగండ్ల వాన కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్నిచోట్ల పంటలు ఎండిపోతున్న సమయంలో వర్షం పంటలను కాపాడిన నష్టమే ఎక్కువ జరిగిందని రైతులు వాపోతున్నారు.

డిచ్‌పల్లి: మండలంలో ఖిల్లా డిచ్‌పల్లి, రాంపూర్, ఘన్‌పూర్, మిట్టపల్లి, ముల్లంగి, సుద్దులం, కోరట్‌పల్లి, యానంపల్లి, ధర్మారం(బి) గ్రామాల్లో కురిసిన ఆకాల వర్షానికి కోత దశలో ఉన్న వరి పైరు నెలకొరిగి వడ్లు రాలిపోయాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో నూర్పిడి చేసిన ధాన్యం వర్షం నీటిలో తడిసిపోయింది. మరో రెండు రోజుల ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటనలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోత దశకు వచ్చిన వరి పైరు నేల కొరగడంతో దిగుబడి తగ్గుతుందని రైతులు లబోదిబోమంటున్నారు.



డిచ్‌పల్లిలో వడగండ్ల వానతో నేలరాలిన ధాన్యం

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వేసవి ఉక్కపోతతో ప్రజలు సతమతం అవుతున్న వేళ శనివారం కురిసిన భారీ వర్షంతో ఉపశమనం లభించినట్లయింది. పంటలు ఎండిపోతున్న తరుణంలో కూడా భారీ వర్షం రైతుల్లో ఆశలు నింపుతోంది. చేతికొచ్చిన పంట చివరి నిమిషంలో అకాల వర్షం కురియడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ధర్పల్లి: మండలంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో రైతులు అతలా కుతలం అయ్యారు. రామడుగు, నడిమితండాలో రాళ్ల వర్షం కురిసింది. దీంతో వడ్ల గింజలు నేలపాలు అయ్యాయి. చేతికొచ్చిన పంట అకాల వర్షం, రాళ్ల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఆరుగాలం శ్రమించి కోత దశలో ఉండటంతో అకాల వర్షంతో ఘోరంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ గర్భ జలాలు అడుగంటి పంటలను ఎండిపోయి వదిలేసుకున్న సమయంలో ఉన్న కొద్దిమేర పంట అకాల వర్షంతో వడ్ల గింజలు నేలపాలు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

బోధన్‌రూరల్: శనివారం సాయంత్రం బోధన్ పట్టణంలో ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. ఈదురు గాలులకు పలు చోట్ల రోడ్లపై చెట్లు పడ్డాయి. గంట సేపు భారీ వర్షం కురిసింది

ఇందల్వాయి: మండలంలో కురిసిన అకాల వర్షం వల్ల రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా వడగండ్ల వర్షం కురవడంతో చేతికొచ్చిన వరిపంట నేలరాలింది. పంట చేతికొచ్చిన దశలో వడగండ్ల వర్షం రావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. సుమారు పది నిమిషాల పాటు వడగండ్ల వర్షం కురిసిందని రైతులు తెలిపారు.

సిమెంట్ రోడ్ల పనుల ప్రారంభం

సిరికొండ, మార్చి 16:మండలంలోని నాలుగు గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. పెద్దవాల్గోట్, ధర్పల్లి తండా, రామడుగు, రావుట్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి, జిల్లా కార్యదర్శి ఎర్రన్న, బీసీసెల్ అధ్యక్షుడు నర్సింగ్, తదితరులు గ్రామాల్లో రోడ్ల పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి నిధులు మంజూరు చేసినందున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

18న మనోహరాబాద్‌లో ఇసుక బహిరంగ వేలం పాట

జక్రాన్‌పల్లి, మార్చి16: మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో ఈనెల 18న అక్రమ ఇసుక డంప్‌కు బహిరంగ వేలం వేస్తున్నట్టు తహసీల్దార్ కిరణ్మాయి తెలిపారు. సోమవారం ఉదయం 11గంటలకు మనోహరాబాద్‌లో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగే అక్రమ ఇసుక డంప్ బహిరంగ వేలం పాటలో పాల్గొనే వారు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. రెండు రోజుల క్రితం మనోహరాబాద్ గ్రామంలో మైన్స్ పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి అక్రమ ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్టు విధితమే. ఈ మేరకు సోమవారం అక్రమ ఇసుక డంప్‌ను వేలం వేస్తున్నట్టు తహసీల్దార్ తెలిపారు.

తల్లిదండ్రులు టీచర్ల పట్ల గౌరవం ఉండాలి

ఏర్గట్ల, మార్చి 16: విద్యార్థులు తల్లిదండ్రులు విద్యను నేర్పే ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా ఉండాలని ఏర్గట్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి అన్నారు. శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మోటివేషనల్ స్పీచ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఇన్‌పాక్ట్ ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులకు చదువుపై, శ్రద్ధ పెద్దల పట్ల గౌరవం వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునీరోద్దీన్, కుదైజా, శ్రీనివాస్, కేజీబీవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కవిత అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు

సుభాష్‌నగర్, మార్చి 16: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా నిరసనలు కొనసాగాయి. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నగర శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తా వద్ద శనివారం మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మోడీ, ఈడీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మోడీకి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మాట్లాడుతూ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షసాధింపు చర్య అని అన్నారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈడీ కవిత ఇంట్లో సోదాలు చేసిన ఏ ఒక్క భూమి పత్రాలు కానీ, డబ్బు దొరకలేదని కేవలం ఫోన్‌లు మాత్రమే దొరికాయని అన్నారు. ప్రభుత్వ సొమ్మును 12 లక్షల కోట్లను ఎగవేసిన ఆదానిని ఏమీ చేయలేదని ఎలాంటి ఆధారాలు లేకున్నా కవితను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు సిర్పరాజు, సీనియర్ నాయకులు సుజిత్ సింగ్‌ఠాకూర్, సత్యప్రకాశ్, శ్రీనివాస్‌గౌడ్, శంకర్, విజయలక్ష్మి, అపర్ణ, ఆకాశ్, తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయడాన్ని రుద్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం రుద్రూరు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాని నరేంద్రమోది దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజి గంగారాం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, వైస్ ఎంపీపీ సాయిలు, బీఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ కక్ష పూరిత చర్య :బాజిరెడ్డి

డిచ్‌పల్లి: బీజేపీ ప్రభుత్వ కక్ష్య పూరిత వైఖరి తోనే ఈడీ,ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిందని నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ యువజన నాయకుడు, జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్ట్ చేయడంతో అందుకు నిరసనగా శనివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నిజామాబాద్ -డిచ్‌పల్లి ప్రధాన రహదారిపై బీజేపీ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం అక్కడే ధర్నా నిర్వహించాం. దీంతో రోడ్డుకు ఇరువైపుల వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. బడా బాయి మోదీ డౌన్ డౌన్, చోటే బాయి రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ బీజేపీ, కాంగ్రెస్‌లకు వ్యతిరేకంగా బీఆర్ ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. అనంతరం జడ్పీ టీసీ జగన్ బాజిరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రాంతీయ పార్టీలు ఉండవద్దనే ఇలాంటి అరెస్టుల పేరుతో బెదిరింపులకు పాల్పడు తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు నీరాడి పద్మరావు, శక్కరి కొండ క్రిష్ణ, ఒడ్డం నర్సయ్య, కొత్తపేట సాయిలు, యువజన విభాగంనాయకుడు తొర్లికొండ రాజు, దేవేందర్, తిరుమల్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీని బలహీన పర్చాలనే దురుద్దేశ్యంతో బీజేపీ ప్రభుత్వం , ఈడీ అధికారులతో కవితను అరెస్ట్ చేయిందని మాజీ ఎమ్మెల్సీ,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వీజీగౌడ్ కవిత అరెస్ట్‌ను ఖండించారు. కవిత వేసిన పిటిషన్ కేసు విషయం న్యాయ విచారణలో ఉండగా అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యకరమన్నారు. కవిత నిర్దోషిగా బయటికి వస్తోందని అన్నారు.

కోటగిరి: మండలంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు శనివారం దగ్ధం చేశారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా కోటగిరి, పొతంగల్ మండల కేంద్రాల్లో ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు.ఎమ్మెల్సీ కవితను తక్షణమే బేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొతంగల్ మండల నాయకులు రాంబాబు, వర్ని శంకర్, షేరు, కోటగిరిలో సాయిబాబా, ఆనంద్, శ్రీధర్, సిద్దు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మోర్తాడ్ మండల కేంద్రంలో బాల్కొండ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నాయకులు భారీ రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్; ఏర్గట్ల, బాల్కొండ, భీమగల్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నందిపేట: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా శనివారం నందిపేట మండల కేంద్రం లోని కొత్త బస్టాండ్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు.మోదీ, అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వాకిడి సంతోష్, మండల పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్, ఎంపిటీసీ సభ్యులు మక్కూర్ మనోజ్, సీనియర్ నాయకులు భూమేష్, భాస్కర్, సుభాష్, ఉష్మోద్దిన్ తదితరులు ఉన్నారు.

మాక్లూర్: ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని నిరసిస్తూ శనివారం మండలంలోని మానిక్ భండార్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కావాలనే కవితను అరెస్టు చేశారని మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి రాస్తారోకో చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బడుగు సత్యం, నాయకులు అశోక్, గంగారెడ్డి, మహేష్, పడాల శీను, తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ములకిడి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పోలసుధాకర్, సుంకరి రవి, దొండిశ్యామ్, గుంజాల పృథ్వీ, క్రాంతి, రంజిత్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండలంలోని సాటాపూర్ గేటువద్ద ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా శనివారం బీఆర్ ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, పార్టీ నాయకులు శ్రీరాం, ఆకుల శ్రీనివాస్, దశరథ్, కార్యకర్తలుఉన్నారు.

బోధన్ రూరల్: ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా బోధన్‌లో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద కవిత అరెస్టుకు నిరసనగా రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజరి గంగారాం, మైనారిటీ రాష్ట్ర నాయకులు రజాక్, మేడి రవి, నాగన్‌పల్లి మధు, రవి శంకర్‌గౌడ్, ఎన్ఆర్ఐ అహ్మద్, భవానిపేట్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవీపేట: నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు ఈడీల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింగ రావు, అబ్బన్న, ప్రవీణ్ కుమార్, తెడ్డు పోశెట్టి, సాయి కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టులకు నిరసనగా శనివారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.


మోర్తాడ్‌లో ...


నందిపేటలో..


మానిక్‌బండార్‌లో ..


ఆర్మూర్‌లో..


బోధన్‌లో..


• నగరంలో దిష్టి బొమ్మ దహనం చేస్తున్న దృశ్యం


కోటగిరిలో..


డిచ్‌పల్లిలో ..

సంక్షిప్త సమాచారం

సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి


జన్నేపల్లిలో రైతులతో మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవీపేట,మార్చి16: యాసంగి పంటల సాగుకు సంబంధించి రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. మండలంలోని జన్నేపల్లిలో మాటు కాలువ జీవో పాయింట్ వద్ద 8.20లక్షల వ్యయంతో చేపట్టిన మరమ్మతు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కురిసిన భారీ వర్షాలకు జీవో పాయింట్ వద్ద మాటు కాలువ కొట్టుకుపోవడంతో నీరు వృథా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన మరమ్మతు పనులను రెండు నెలల్లో పూర్తి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మరో రెండు, మూడు రోజుల్లో అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి విడుదల నిలిపిపోయే అవకాశం ఉన్నందున రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి,బుచ్చన్న, చామంతి రాజు, వీరేందర్‌రావు, ప్రదీప్ రావు, గంగాధర్, ఇరిగేషన్ ఎస్ఈభద్రి నారాయణ, డీఈ బలరాం, ఏఈ శ్రీధర్, తదితరులున్నారు.

మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

పెద్దబజార్, మార్చి 16: విజయసంకల్ప యాత్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందూరు, కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్‌లు కలిపి ఈనెల 18న ఉదయం 10గంటలకు భారీ బహిరంగ సభ జగిత్యాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతున్నారని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాత నాయకుడిగా పేరుపొందిన నరేంద్రమోడీ మొట్టమొదటి సారిగా జగిత్యాల పట్టణానికి రావడం అక్కడ ప్రజలందరూ మహనీయుని రాక కోస ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇందూరు పార్లమెంట్ ఏడు నియోజకవర్గంలో లక్ష మందికి పైగా ఈ సభలో పాల్గొంటారని అన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని అన్నారు. దేశం మొత్తంలో 400 సీట్లు గెలుచుకుంటామని తెలంగాణలో కూడా అధిక సీట్లు 12 పైన బీజేపీ గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పంచరెడ్డి లింగం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, కార్పొరేటర్లు సుక్కమధు, ఆకుల హేమలత శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఆకుల శ్రీనివాస్, ప్రభాకర్, భాస్కర్, పవన్, హరీష్‌రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నన్ను ఓడిస్తానన్న కవిత జైల్లో నుంచి నామినేషన్ వేస్తదా?

ఎంపీ ధర్మపురి అర్వింద్

ఆర్మూర్‌టౌన్/ముప్కాల్/డిచ్‌పల్లి,మార్చి16: పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను ఓడిస్తానన్న ఎమ్మెల్సీ కవిత జైల్లో నుంచి నామినేషన్ వేస్తాదా అని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ అర్వింద్ మాట్లాడారు. కవితను శుక్రవారం అరెస్టు చేశారని బీఆర్ఎస్ నాయకులు అనడం హస్యాస్పదంగా ఉందని, లిక్కర్ స్కాం చేసేటప్పుడు శుక్రవారం అని గుర్తు రాలేదా అని ఎద్దేవా చేశారు. భావితరాలు బాగుండాలంటే మోదీకి మద్దతు తెలిపి బీజేపీని గెలిపించాలని సూచించారు. సీఏఏ, ఎన్ఆర్‌సీని వ్యతిరేకిస్తూ హిందువులకు పౌరసత్వం ఇవ్వొద్దని, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాకిస్తాన్‌లో ఉన్న వాతావరణాన్ని జగిత్యాల్‌లో తయారు చేశాడని, మోదీపై వ్యక్తిగత విమర్శలు చేయడంపై ఆయన నిజస్వరూపం ఎంటో అర్థమవుతోందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో సెక్యూలర్ అనే పదం లేదని, జరిగిన పరిణామాల దృష్ట్యా సెక్యూలర్ పదాన్ని చేర్చి భారతదేశాన్ని సెక్యూలర్ దేశంగా మార్చారని అన్నారు. అనంతరం జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండల జడ్పీటీసీ పాత రమేష్ పద్మలు పార్టీలో చేరగా ఎంపీ అర్వింద్ బీజేపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, ద్యాగ ఉదయ్, పుప్పాల శివరాజ్, జెస్సు అనిల్, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, పాలెపు రాజు, ఆకుల రాజు, మందుల బాలు, కలిగోట ప్రశాంత్, ఉదయ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

'రాజీ పద్ధతి ప్రధాన లక్ష్యంగా లోక్‌అదాలత్'



బాధితులకు నష్టపరిహారం అందజేస్తున్న జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల

నిజామాబాద్ లీగల్, మార్చి 16: రాజీ పద్ధతిని పురస్కరించుకోవడమే న్యాయసేవా సంస్థ ప్రధాన లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవా సంస్థ చైర్‌పర్సన్ సునీత కుంచాల అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి ఆమె మాట్లాడారు. జాతీయ లోక్‌అదాలత్‌ను ఈసారి సైబర్ క్రైమ్‌న బారినపడిన బాధితులకు న్యాయ సహాయం అందజేశామని తెలిపారు. అంతేకాకుండా చట్టాలపై విస్తృత ప్రచారం చేస్తూ పోలీసుల సహకారంతో జాతీయ లోక్‌అదాలత్ ముందుకు దూసుకుపోతోందని తెలిపారు. చట్టపరిజ్ఞానం సామన్యులకు మరింత చేరువకావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని ఒక న్యాయపరమైన వివాదం న్యాయస్థానంలో ఉన్నప్పుడు ఒకపక్షం కక్షిదారు రాజీకోసం ప్రయత్నిస్తే మరోపక్షాన్ని కదిలించే దిశగా న్యాయపీఠాలు పూర్తిసహాయ సహకారాలు అందిస్తాయని తెలిపారు. అనంతరం పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో రకాల కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకున్నట్లయితే వారికి కాలంతో పాటు మనశాంతి కూడా దొరుకుతుందని అన్నారు. లోక్‌అదాలత్‌కు పోలీస్ శాఖ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. శనివారం జరిగిన లోక్‌అదాలత్‌లో పలు బ్యాంకు, ఇన్సూరెన్స్ కేసుల్లో మొత్తం 11 బెంచులతో ఏర్పాటు చేసిన న్యాయపీఠాలలో రూ.3కోట్ల 60లక్షలకు పైగా బాధితులకు నష్టపరిహారం అందజేశారు. అనంతరం న్యాయసేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి పద్మావతి మాట్లాడుతూ పోక్సో చట్టం అవగాహన పై 10 డాక్యుమెంటరీ ఫిలీమ్‌ను నేడు హైకోర్టులో ప్రారంభించనున్నారు. నేటి నుంచి అవి యూట్యూబ్‌లో కూడా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీకాంత్, జూనియర్ సివిల్ న్యాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం



మాట్లాడుతున్న ఆకుల లలిత

నిజామాబాద్ అర్బన్, మార్చి 16: రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ మంత్రి మండలిలో తీర్మానం చేయడం హర్షనీయమని మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత అన్నారు. శనివారం జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏ ప్రభుత్వం చేయలేని కార్పొరేషన్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. మున్నూరుకాపుల్లో చాలా మంది పేదవారు ఉన్నారని కావున ప్రభుత్వం ప్రతి యేడాది కార్పొరేషన్‌కు రూ.800 కోట్లు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం జిల్లా కోశాధికారి ధర్మపురి సురేందర్, ప్రధాన కార్యదర్శి దారం సాయిలు, సంఘ ప్రతినిధులు ఆకుల చిన్నరాజేశ్వర్, బంటు బాలవర్తి, కౌడపు శరత్, రామర్తి గంగాధర్, బంటు బలరాం, ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నవీపేట,మార్చి16: మండలంలోని నిజాంపూర్‌కు చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు నిజామాబాద్‌లోని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వగృహంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నిజాంపూర్ మాజీ సర్పంచ్ అంజాగౌడ్, శ్రీను, దేగరి రెడ్డి, పోశెట్టి, సాయి, నాగన్న, తదితరులున్నారు

ఎన్నికల నేపథ్యంలో 'ప్రజావాణి' రద్దు

నిజామాబాద్ అర్బన్,మార్చి 16: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈవిషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

PUBLIC NOTICE

General public are here by in formmed that my client M/S Shriram finance Ltd Bodhan branch, agreed to accord loan to **Borrower : SHAIK MAHEBOOB S/O BASHEER Aged 41 Years OCC: Business R/o H.No: 2-65/27/1/5 Sulaman nagar Village Rudroor Mandal Nizamabad Dist Property holder: PARVEEN BEGUM W/O SHAIK MAHEBOOB Aged 33 Years OCC: House Holde R/o H.No:2-65/27/1/5 Sulaman nagar Village Rudroor Mandal Nizamabad Dist** by mortgage of the schedule property mentioned below. The above propective loanee agreed to create first charge against property mentioned below in favour of my client company. if any person having any title, claim, or objection of what so ever nature may put forth their claims before me within 7 days of this notice. The objection raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my claint company and my client shall proceed futher for according above loan.

Schedule

The Existing R.C.C Roofed Bearing G.P H.no2-65/27/1/5 Assessment no.383 Area of admeasuring 130.00 Sq yards or R.C.C Roofed House Plith Area 300.00 Sq feets Situated at Sulaman nagar Village Rudroor Mandal Nizamabad Dist The Under the Jurisdiction of Registration Dist Nizamabad Sub Dist Bodhan.

Bounded as under :
East: G.P. Road, **West:** House of sri Sharef
North: G.P. Road, **South:** Water Tank

K. SUBBA RAO, B.sc. LLB
Advocate, Bodhan, Ph:9440004201

VIJAY HIGH SCHOOL
(Recognised by the Govt. of T.S.)
Mubaraknagar, NIZAMABAD - (T.S)
Ph.No. 8885546887

WALK - IN - INTERVIEW

Trained graduates & Post graduates who can handle **English, Maths, Phy.Science, Bio.Science, Social Studies** and **Computer** subjects, fluent in English to teach for Primary & High School classes and also **Telugu** and **Hindi** pandits for High School classes are requested to attend the walk-in-interview on **24-03-2024** (Sunday) between **10.00 AM** and **2.00 PM** in the school premises along with **original** testimonials.

Contact: 9848868089, 9848868064, 9848868086 -Dr. Amrutha Latha, *Secretary*

నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై కసరత్తు : సీపీ

ఖిల్లా, మార్చి 16 : నగరంలో ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరించేందుకు పోలీసుశాఖ కసరత్తు మొదలు పెట్టింది. ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అడుగులు వేస్తోంది. ముఖ్యంగా నగరంలో ఎక్కడెక్కడ ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందో తెలుసుకోవడానికి పోలీసు కమిషనర్ కల్మేశ్వర్‌సింగేనవార్ నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజవెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో డి.విజయ్‌బాబుతో కలిసి శనివారం సాయంత్రం నగరంలోని రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, రాష్ట్రపతిరోడ్డు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. నగరంలో అవసరం ఉన్న చోట ప్రైవేటు పార్కింగ్ స్థలాలను గుర్తించడానికి రైల్వేస్టేషన్ ప్రాంతం లో గల ఆ శాఖకు చెందిన పార్కింగ్‌తో పాటు ఆటో పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. రైల్వే శాఖాధికారులతో, ఆటో డ్రైవర్లతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్ని చర్య లు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా నగరంలో వ్యాపారసముదాయాల వద్ద అక్రమణలకు గురైన స్థలాలను నగర పాలక సంస్థ అధికారులతో సంప్రదించి పరిష్కరిస్తామన్నారు. ప్రజలు సైతం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ప్రజలు రోడ్లను ఆక్రమించుకోవడం వల్ల ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. ఆయన వెంట ఆర్టీసీ, రైల్వేశాఖాధికారులు ఉన్నారు.

ఓపెన్ ఇంటర్, ఎస్సెస్సీ పరీక్ష ఫీజు చెల్లించేందుకు చివరి అవకాశం

నిజామాబాద్ అర్బన్, మార్చి 16: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఏప్రిల్/మే నెలలో నిర్వహించే ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షల కొరకు తత్కాల్ ఫీజుతో ఈనెల 21 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి కొరకు ఒక్కో సబ్జెక్టుకు రూ.100, తత్కాల్ రూ.500లు, ఇంటర్మీడియెట్ కోసం సబ్జెక్టుకు రూ.150, తత్కాల్ రూ.1000 ఫీజుతో ఈనెల 18 నుంచి 21 వరకు టీఎస్‌ఆన్‌లైన్, ఏపీఆన్‌లైన్, మీసేవా కేంద్రాల ద్వారా చెల్లించే అవకాశం ఉందన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ తూల రవీందర్ 8008403518 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

• కేజీబీవీలలో సెప్టిక్ ట్యాంకుల క్లీన్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని కేజీబీవీలలో సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేసేందుకు సంబంధిత ఏజెన్సీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల ఏజెన్సీలు నూతన కలెక్టరేట్‌లోని రూమ్ నెంబర్ 117లో ఈనెల 22లోగా దరఖాస్తు సమర్పించాలని ఆయన కోరారు.

CLASSIFIEDS

SUCCESS COACHING CENTRE
గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 & TET, DSC అభ్యర్థులకు 17-03-2024 (ఆదివారం) నాడు 10am-1:00pm ఉచిత MOCK టెస్ట్ నిర్వహించబడును. Cont: SUCCESS SUTRA COACHING CENTRE, Kanteshwar bypass, Nzb. CELL: 9392913077 AJZ

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రత్యేకించి ముందు తగిన రీతిలో విచారించుకుని పాఠకులను సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్, చెల్లి వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులను జవాబుదారు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడీవీటీ



-: సంప్రదించవలసిన నెంబరు :-
నిజామాబాద్: 99484 06282

చికెన్ ధరలు




రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.150	రూ.220	రూ.260
వెన్‌కాబ్ (కిలో)	రూ.160	రూ.230	రూ.270

బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.66,600	రూ.61,450	రూ.780

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : యోధ (హిందీ, ఇంగ్లీష్) (10.10, 1.10, 7.10, 10.10)
: షరతులు వర్తిసాయి (4.10)
స్క్రీన్-2 : కుంగుఫూ పాండా4 (ఇంగ్లీష్) (12.05, 2.25, 8.00)
: ప్రేమలు (4.45)
: రజాకర్ (10.20)
స్క్రీన్-3 : గామి (10.25, 7.20)
: సైతాన్ (హిందీ, ఇంగ్లీష్) (1.35)
: లంబాసింగ్ (4.35)
: బాస్టర్ ద నక్సెల్ స్టోరీ (హిందీ) (10.30)
స్క్రీన్-4 : తంత్ర (10.30)
: బాస్టర్ ద నక్సెల్ స్టోరీ (హిందీ) (1.25)
: భీమా (4.15)
: సైతాన్ (హిందీ, ఇంగ్లీష్) (7.20, 10.20)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : ప్రేమలు (1.30, 7.30)
: గామి (4.30, 10.30)
స్క్రీన్-2 : రజాకర్ (10.40)
: భీమా (1.40, 4.30, 7.40)
: యోధ (హిందీ) (10.40)
స్క్రీన్-3 : రజాకర్ (1.30, 4.30, 7.30, 10.30)

దేవి : ప్రేమలు (11.15, 2.15, 6.15, 9.15)
లలితమహాల్ : భీమా (11.15, 2.15, 6.15 9.15.)
నటరాజ్ : తంత్ర (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : రజాకర్ (11.15, 2.15, 6.15, 9.15)



- నిజామాబాద్ అర్బన్